క్లుప్తంగా

కాలభైరవ స్వామి విగ్రహ ప్రతిష్ఠ

గుడివాడటౌన్: స్థానిక బైపాస్‌రోడ్‌లో ఉన్న శ్రీ ఉమా నాగమల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీ దక్షిణామూర్తి సహిత కాలభైరవ స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ గురువారం ఘనంగా జరిగింది. వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య శాంతి హోమం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు గంటా రాజు స్వామి దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొని విగ్రహ ప్రతిష్ఠ గావించారు. అనంతరం భారీ అన్నసమారాధన జరిగింది.

ఘనంగా అన్న సమారాధన

పామర్రు: స్థానిక సాయినగర్‌లో షిర్డి సాయిబాబా ఆలయంలో మాఘ మాసం తొలి గురువారం పురస్కరించుకుని ఆలయంలో బాబాకు అభిషేకాలను చేసి శత సహస్ర నామాలతో పూజలు చేశారు. మధ్యాహ్న హారతి ఇచ్చారు. తదుపరి భక్తులు సంగెపు వెంకట్రామయ్య విజయలక్ష్మి దంపతుల కుమారుడు నవీన్, లక్ష్మీమౌనిక శ్రీ ఆద్య, ఆయాన్స్ రామ్, మోనాలిక సిద్ధార్థ, స్రవంతి సౌజన్యంతో 200 మందికి అన్న సమారాధన నిర్వహించారు.

మృతుని కుటుంబాన్ని ఆదుకుంటాం

పామర్రు: స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు కొప్పరాతి పోతురాజు మృతి పార్టీకి తీరని లోటని వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కైలే జ్ఞానమణి అన్నారు. గ్రామంలోని కోటిరెడ్డిపేటకు చెందిన కొప్పరాతి పోతరాజు గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో పోతురాజు భౌతికకాయాన్ని ఆమె సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ మృతుని కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, వార్డు మెంబర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ స్వచ్ఛమైన తాగునీరు అందించాలి

ఎంపీపీ గద్దే పుష్పరాణి

గుడివాడరూరల్: మండలంలో ప్రతి ఒక్కరికీ స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జలజీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పైప్‌లైన్ నిర్మాణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఎంపీపీ గద్దే పుష్పరాణి కాంట్రాక్టర్లను ఆదేశించారు. మండల పరిధిలోని లింగవరం గ్రామంలో జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా జరుగుతున్న పైప్‌లైన్ నిర్మాణ పనులను మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్‌తో కలసి గురువారం ఆమె పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ పైప్‌లైన్ నిర్మాణ పనులు త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలని, పైప్‌లైన్ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు గద్దే వెంకట రామాంజనేయులు(రాము), కాంట్రాక్టర్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం

గుడ్లవల్లేరు: రిపబ్లిక్ డేను పురస్కరించుకుని వాసవీ క్లబ్, గుడ్లవల్లేరు అధ్యక్షురాలు కొల్లిపర అనసూయ ఆధ్వర్యంలో వెణుతురుమిల్లి ఎంపీయూపీ స్కూల్ విద్యార్థులకు గురువారం క్రీడలు, విద్య, వ్యాస రచన పోటీలను నిర్వహించారు. విజేతలను ఎంపిక చేసి కొల్లిపర పార్థసారథి ఆర్థికసాయంతో బహుమతులను అందజేశారు. క్లబ్ కోశాధికారి చిట్టూరి శ్రీనివాస్, కార్యదర్శి బచ్చు సుదర్శన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సుబ్బారాయుడికి ప్రత్యేక పూజలు

ముదినేపల్లి రూరల్: ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం–చేవూరు సెంటర్లోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం గురువారం భక్తులతో కిటకిటలాడింది. వసంత పంచమి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి పుట్టలో పాలు పోసేందుకు అధిక సమయం వేచి ఉండాల్సి వచ్చింది. పాలపొంగళ్లశాల వద్ద మహిళలు నైవేద్యాలు తయారుచేసి స్వామివారికి సమర్పించడంతో పాటు నాగబంధాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ కొంతి నాగరాజు, సహాయ కమిషనర్ నేల సంధ్య, పాలకవర్గ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

తోట్లవల్లూరులో వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠ

తోట్లవల్లూరు: తోట్లవల్లూరు లైన్‌బజారులో నూతనంగా నిర్మించిన రామాలయంలో శ్రీహనుమత్, లక్ష్మణ, సీతా సమేత కోదండ రామచంద్రస్వామి వార్ల విగ్రహ, శిఖర ప్రతిష్ఠాపన మహోత్సవం గురువారం కనులపండువలా జరిగింది. పొన్నూరు నాగలంకేశ్వరశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు చేశారు. విగ్రహదాత పారిశ్రామికవేత్త పొట్లూరి రమేష్ శిఖర, విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం రామనామస్మరణతో మార్మోగింది. వర్ల కుమార్‌రాజా, వీరంకి వెంకట గురుమూర్తి, ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ జొన్నల రామ్మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కళ్లం వెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ మెల్లంపల్లి వెంకటేశ్వరరావు, తహసీల్దార్ కట్టా వెంకటశివయ్య, ఎంపీడీఓ తుంగల స్వర్ణలత, మాజీ వైస్ ఎంపీపీ పీఎస్ కోటేశ్వరరావు స్వామివార్లను దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం భారీ అన్నసమారాధన జరిగింది. ఆయా కార్యక్రమాలను ఆలయ కమిటీ ప్రతినిధులు పర్యవేక్షించారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవం


ఆటపాక పంచాయతీ వద్ద జాతీయజెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డీఎన్నార్, నాయకులు


కైకలూరు కోర్టు ఆవరణలో రిపబ్లిక్ డే వేడుకల్లో సీనియర్, జూనియర్ సివిల్ కోర్టు జడ్జిలు


గుడివాడలో జెండా ఎగురవేస్తున్న జిల్లా జడ్జి జి.రజని

గుడివాడ టౌన్: భారత దేశ 74వ గణతంత్ర దినోత్సవాన్ని పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో, పరిశ్రమలు, స్వచ్ఛంద సంస్థలు, కార్మిక సంఘాల నాయకులు ఈ వేడుకలు జరిపారు. వివిధ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండా ఆవిష్కరించారు.

ఆర్డీవో కార్యాలయంలో...
స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో పి.పద్మావతి జాతీయ జెండా ఎగురవేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఓ శ్రీనునాయక్, డీటీ బాలాజీ, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

కోర్టు ప్రాంగణంలో...
స్థానిక ఏలూరు రోడ్‌లోని కోర్టు ప్రాంగణంలో 74వ గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. 11వ అదనపు జిల్లా జడ్జి జి.రజని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కె.పూర్ణిమ, ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కె.నాగలక్ష్మి బార్ అసోసియేషన్ అధ్యక్ష , కార్యదర్శులు, న్యాయవాదులు, కోర్టు గుమస్తాలు, న్యాయవాద గుమస్తాలు పాల్గొన్నారు.

పామర్రులో...
పామర్రు: స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ వీవీ భరత్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎన్నికల డీటీ జగన్‌మోహన్ రావు, విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు సంగం సుబ్బారెడ్డి, కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు, వీఆర్యేలు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో వై.రామకృష్ణ జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ డి.అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, కో ఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, ఎంపీటీసీలు, సిబ్బంది పాల్గొన్నారు. సీనియర్ సిటిజన్సు కార్యాలయంలో అధ్యక్షుడు రాఘవేంద్రరావు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిరుపేదలైన మహిళలకు దుస్తులను అందజేశారు. ఎమ్మెల్యే కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ కృష్ణాజిల్లా మహిళా అధ్యక్షురాలు కైలే జ్ఞానమణి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, సర్పంచ్, ఉప సర్పంచ్‌లు కె.కస్తూరి, డి.బాల వెంకటేశ్వరరెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రవాణా శాఖ కార్యాలయంలో...
స్థానిక రాజేంద్ర నగర్‌లోని రవాణాశాఖ కార్యాలయంలో ఆర్టీవో ఎ.విజయసారథి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేశారు. ఇన్‌స్పెక్టర్లు ఎం.సంగీతరావు, జి.ప్రణీత్ కుమార్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

డీఎస్పీ కార్యాలయంలో...
స్థానిక రాజేంద్రనగర్‌లోని డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ ఎన్.సత్యానందం జాతీయ జెండా ఎగురవేసి పతాక వందనం చేశారు. వన్‌టౌన్, టూటౌన్ పోలీస్ స్టేషన్‌లలో సీఐలు కె.గోవిందరాజులు, బి.తులసీధర్ జాతీయ జెండా ఆవిష్కరించారు.

మున్సిపల్ కార్యాలయంలో...
మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ జాతీయ జెండా ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.
ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఇందిరాదేవి జాతీయ జెండాను ఎగురవేశారు. ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వివిధ సంస్థల ఆధ్వర్యంలో...
స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు పాలేటి శివ సుబ్రహ్మణ్యేశ్వరరావు(చంటి) జాతీయ జెండా ఎగురవేశారు. కార్యదర్శి పర్వతనేని ఆనంద్, జీవితకాల సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్లు సీహెచ్ సీతారామాంజనేయులు, కె.శ్రీనివాసరావు జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక షా గులాబ్‌చంద్ శాఖా గ్రంథాలయంలో తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ విశ్రాంత కార్యదర్శి ఆనంద మోహన్ బోస్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎన్జీవోస్ హోమ్‌లో అసోసియేషన్ గుడివాడ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ ఫరీద్ బాషా, జి.రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో జాతీయజెండా ఎగురవేశారు. అసోసియేషన్ సభ్యులు, విశ్రాంత ఉద్యోగులు, ఉద్యోగులు పాల్గొన్నారు. గౌరీశంకరపురంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామినేని వెంకట కృష్ణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. నియోజకవర్గ ఇన్‌చార్జి సూరే లక్ష్మీనారాయణ (గాంధి), పట్టణ అధ్యక్షుడు అంగడాల సతీష్, పలువురు నాయకులు పాల్గొన్నారు. ఏఎన్నార్ కళాశాల, వీకేఆర్, వీఎన్‌బీ అండ్ ఏజీకే ఇంజినీరింగ్ కళాశాల, కేటీఆర్ మహిళా కళాశాలతో పాటు పలు ప్రైవేట్ కళాశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ఇతర కార్యాలయాలలో గణతంత్ర దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

మండల పరిషత్ కార్యాలయంలో...
గుడివాడరూరల్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ గద్దే పుష్పరాణి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మహాత్మగాంధీ, చాచానెహ్రూల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణ, వైస్ ఎంపీపీలు భట్టు నాగమల్లేశ్వరి, గుంజా వంశీధర్, మండల పరిషత్ అధికారులు, సిబ్బంది, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు. ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సీడీపీవో విజయఫ్లోరెన్స్, రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద ఎస్‌ఐ లక్ష్మీనరసింహమూర్తి, వెలుగు కార్యాలయం వద్ద వెలుగు ఏరియా కోఆర్డినేటర్ డీటీ సుందరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. మండల పరిధిలోని లింగవరం గ్రామంలో యూత్‌లైబ్రరీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవంలో ఎంపీపీ గద్దే పుష్పరాణి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందచేశారు. మండలంలోని అన్ని సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

నందివాడలో...
గుడివాడటౌన్(నందివాడ): నందివాడ మండలంలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జి.రవికాంత్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ బీవై విష్ణుప్రసాద్ జాతీయ పతాకాలను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పెయ్యల ఆదాం, మండల వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ కుమార్ రెడ్డి, నీటి సలహా సంఘం చైర్మన్ మురళీకృష్ణారెడ్డి, అరిపిరాల లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీలు సుధాకరరావు, జయరాజు, దేశిరెడ్డి రామ్మోహనరెడ్డి, కృష్ణారెడ్డి, సర్పంచ్ సరెళ్ల రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని అన్ని జిల్లా పరిషత్ పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాలు, సచివాలయాలలో ఈ వేడుకలు జరిపారు. పలువురు సర్పంచ్‌లు, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పెదపారుపూడిలో...
పెదపారుపూడి: మండలంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ వి.నాగభూషణం జాతీయ జెండాను ఎగుర వేశారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో టి.సీతామహాలక్ష్మి జాతీయ జెండాను ఎగుర వేశారు. మండలంలోని వానపాముల ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ పాతూరి రమేష్, ఎంపీటీసీ జిజ్జువరపు రాజిమ్మ పాల్గొన్నారు.

తోట్లవల్లూరులో...
తోట్లవల్లూరు: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ తుంగల స్వర్ణలత, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కట్టా వెంకట శివయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సాయిప్రసన్న, పోలీస్‌స్టేషన్లో సీఐ కిషోర్‌బాబు, ఎస్‌ఐ రమేష్, పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి పుష్పనాథ్ జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ జొన్నల రామ్మోహన్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు కళ్లం శివారెడ్డి, మెల్లంపల్లి వెంకటేశ్వరరావు, సర్పంచ్ శీలం రమేష్, ఎంపీటీసీలు మరీదు మధుబాబు, కాసరనేని అనురాధ, ఈఓపీఆర్‌డీ రవికాంత్, పీఆర్ ఏఈ రాఘవరావు పాల్గొన్నారు.

పమిడిముక్కలలో...
పామర్రు(పమిడిముక్కల): పమిడిముక్కల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సుధా ప్రవీణ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. వైస్ ఎంపీపీలు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, నియోజకవర్గ బూత్ కన్వీనర్ మారపాక మహేశ్వరరావు, కో ఆప్షన్ సభ్యుడు మీర్జా దియానత్ అలీ, ఎంపీటీసీ జి.వంశీ, బి.శ్యాం ప్రసాద్, బి.రాంబాబు, పి.రమేష్ పాల్గొన్నారు. తాడంకి జెడ్పీ హైస్కూల్ ఆవరణలో జెడ్పీటీసీ ఏనుగ వెంకట రమణకుమారి జాతీయ జెండాను ఎగుర వేశారు. హెచ్ఎం ఎం.శారదా కాంత, పేరెంట్స్ కమిటీ చైర్మన్ కంభపు రాంబాబు, తాడంకి సర్పంచ్ జంపాన ధనలక్ష్మి పాల్గొన్నారు.

గుడ్లవల్లేరులో...
గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయం , తహసీల్దార్ కార్యాలయాల్లో ఎంపీడీఓ డి.శ్రీనివాస్, తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. జాతీయ నేతల చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో డీటీ బి.కనకదుర్గ, ఈఓపీఆర్డీ వి.దిలీప్‌కుమార్, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక ఏఏఎన్ఎం అండ్ వీవీఆర్ఎస్ఆర్ హైస్కూల్‌లో నిర్వహించిన వేడుకల్లో ఎస్‌బీఐ మేనేజర్ ఎండీ ఖమ్రుద్దీన్ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. హైస్కూల్ డైరెక్టర్ నారాయణం శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో జాతీయ నేతలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖుల వేషధారణలతో చిన్నారులు ప్రదర్శనలు ఇచ్చారు. దేశభక్తిపూరిత గేయ, నృత్య రూపకాలు ఆకట్టుకున్నాయి. ఉలవలపూడి, డోకిపర్రు గ్రామ సచివాలయాల్లో రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచి పామర్తి కన్య భాస్కరరావు, గ్రామ కార్యదర్శి ఎస్.రమేష్ తదితరులు పాల్గొన్నారు. గుడ్లవల్లేరు సాయి విద్యానికేతన్ స్కూల్లో అధినేత సింగంశెట్టి ఆదినారాయణ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

మొవ్వ మండలంలో...
మొవ్వ: మొవ్వ మండలంలో పలు ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో, కళాశాలల్లో గురువారం గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మొవ్వ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పి.సుధాప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజులపాటి పార్వతి, ఎంపీపీ కొండేటి ఇందిర పాల్గొన్నారు. మొవ్వ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, జూనియర్ సివిల్ జడ్జి కమ్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో న్యాయమూర్తి పి.రాజన్ ఉదయ్ ప్రకాష్, జెండాలను ఆవిష్కరించారు.

కలిదిండి మండలంలో...
కలిదిండి సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీ నాయకులు గణతంత్ర దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కందుల వెంకటేశ్వరరావు, ఛాన్ బాషా, పొంగిలేటి ఇశ్రాయేలు, మమ్మద్ రఫీ, ఆకుల మురళి, కె.విక్టర్‌బాబు పాల్గొన్నారు. కలిదిండి పోలీసు స్టేషన్ వద్ద ఎస్‌ఐ మణికుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. వాసవి క్లబ్ కలిదిండి గోల్డ్ ఆధ్వర్యంలో కలిదిండి సెంటర్‌లో గణతంత్ర దిన వేడుకలు నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు నూకల శ్యామలరావు గుప్తా, సెక్రటరీ చక్కా జగన్, ఎంపీటీసీ సభ్యులు నీలి సుమన్, సఫాయితుల్లా పాల్గొన్నారు.

ముదినేపల్లిలో...
ముదినేపల్లి రూరల్: మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, సచివాలయాల వద్ద గణతంత్ర వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. తహసీల్దార్, తహసీల్దార్ కె.శ్రీనివాస్ గాంధీ, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ రామిశెట్టి సత్యన్నారాయణ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీ చొప్పర్ల సునీత, మండల పరిషత్ ఏవో రమణబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు గణతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు.

మండవల్లిలో...
మండవల్లి: మండవల్లి గ్రామ సచివాలయంలో గణతంత్ర వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్, సర్పంచ్ మెండా ఝాన్సీ, మాజీ సర్పంచ్ చేబోయిన వీర్రాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు బొమ్మనబోయిన గోకర్ణ, మల్లేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కొల్లా కృష్ణ, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బేతపూడి యోసోబురాజు, కార్యదర్శి శ్రీనివాసరావు, సిబ్బంది, ఆశ వర్కర్లు, వలంటీర్లుపాల్గొన్నారు. మండవల్లిలోని గాంధీ సేవాశ్రమంలో ఆశ్రమ కార్యనిర్వహణాధికారి శింగనపల్లి శ్రీనివాసరావు జాతీయ జెండా ఆవిష్కరించారు.

కైకలూరులో...
కైకలూరు: నియోజకవర్గంలో గురువారం గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. ఆటపాక పంచాయతీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) జాతీయ జెండాను ఆవిష్కరించారు. సర్పంచ్ తలారి మణి, ఎంపీపీ అడవి కృష్ణ, జెడ్పీటీసీ సభ్యురాలు కురెళ్ల బేబీ, ఎంపీటీసీ సభ్యులు బాలమ్మ, తిమ్మిశెట్టి లక్ష్మి పాల్గొన్నారు. కైకలూరు కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ కోర్టు జడ్జి షణ్ముఖరావు, జూనియర్ సివిల్ కోర్టు జడ్జి శ్రీహరి గణతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు. బార్ అసోషియేషన్ హాలులో బార్ అధ్యక్షుడు తెలగంశెట్టి శ్రీనివాసరావు జాతీయ జెండాను అవిష్కరించారు. కైకలూరు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు జరిగాయి. ఈఓపీఆర్డీ రవిశంకర్, మరో 17 మంది సచివాలయ సిబ్బంది, వలంటీర్లను సన్మానించారు. కైకలూరు ఏఎంసీ కార్యాలయం వద్ద చైర్‌పర్సన్ దండే పుష్పలత ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుక జరిగింది. ఏఎంసీ సెక్రటరీ సౌజన్య, పలువురు డైరెక్టర్లు, సిబ్బంది హాజరయ్యారు. కైకలూరు తాలూకా సెంటర్‌లో బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద దళిత నాయకులు గణతంత్ర వేడుకను నిర్వహించారు. ఎస్కోలు ఫాస్టర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షుడు టేకుపూడి అబ్రహం ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద జెండా అవిష్కరణలు జరిగాయి.


గుడివాడ ఆర్డీవో కార్యాలయంలో జాతీయజెండా ఎగురవేస్తున్న ఆర్డీఓ పి.పద్మావతి


గుడివాడ మున్సిపల్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న కమిషనర్ మురళీకృష్ణ


నందివాడ మండల పరిషత్ కార్యాలయంలో గణతంత్ర దిన వేడుకల్లో ఎంపీడీఓ, ఎంపీపీ


గుడివాడ మండల పరిషత్ కార్యాలయంలో గణతంత్ర వేడుకల్లో ఎంపీపీ, ఎంపీడీఓ, అధికారులు


పెదపారుపూడి తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండా ఎగుర వేస్తున్న తహసీల్దార్ వి.నాగభూషణం


తోట్లవల్లూరులో... ఎంపీడీఓ స్వర్ణలత, ఎంపీపీ రాజామణి, జెడ్పీటీసీ రామ్మోహనరెడ్డి


పమిడిముక్కల ఎంపీడీవో కార్యాలయంలో గణతంత్ర వేడుకల్లో ఇన్‌చార్జి ఎంపీడీవో సుధా ప్రవీణ్


పామర్రు తహసీల్దార్ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్ వీవీ భరత్‌రెడ్డి


గుడ్లవల్లేరులో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఎంపీడీఓ శ్రీనివాస్, ఇతర అధికారులు


మొవ్వ ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఎంపీపీ, జెడ్పీటీసీ.


మొవ్వ తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ ఆంజనేయ ప్రసాద్

సీఎం జగన్ పాలన దేశానికే ఆదర్శం

- కైకలూరు ఎమ్మెల్యే డీఎన్నార్
- ఆటపాకలో గడపగడపకు మన ప్రభుత్వం

కైకలూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. సర్పంచ్ తలారి మణి, ఎంపీటీసీ సభ్యులు పట్టపు బాలమ్మ, తమ్మిశెట్టి లక్ష్మి ఆధ్వర్యంలో ఆటపాక గ్రామంలో గురువారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ముందుగా దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళి అర్పించారు. అనంతరం మూడున్నరేళ్ల కాలంలో ప్రభుత్వం నుంచి వివిధ పథకాల రూపంలో లబ్ధిపొందిన మహిళలకు కరపత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న నాడు–నేడు పథకాన్ని ఇతర రాష్ట్రాల అధికారులు అధ్యయనం చేసి అక్కడ ప్రజలకు అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. ఇంటింటికీ పశువైద్యం వంటి అనేక పథకాలు ఇతర రాష్ట్రాల నుంచి ప్రశంసలు అందుకుంటున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, జెడ్పీటీసీ సభ్యురాలు కురెళ్ల బేబీ, పీఏసీఎస్ అధ్యక్షుడు పంజా రామారావు, ఉప సర్పంచ్ బావిశెట్టి నాగేశ్వరరావు, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ కూనవరపు సతీష్, ఎంపీడీవో రామలింగేశ్వరరావు, పట్టణ సీఐ ఎంపీఎస్ నాగరాజు, పంచాయతీ సెక్రటరీ తనూజ, వీఆర్వో సారథి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.


ఆటపాక గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే డీఎన్నార్, నాయకులు

నేడు వడాలిలో గడపగడపకు మన ప్రభుత్వం
ముదినేపల్లి రూరల్: మండలంలోని వడాలిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నిర్వహిస్తామని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ చెప్పారు. నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టి శుక్రవారం నాటికి 150 రోజులు పూర్తవుతున్న సందర్భంగా ప్రత్యేక వేడుకలు నిర్వహిస్తామన్నారు. మండలంలోని పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.